

# గణేష్ నిమజ్జనానికి పగడ్బందీగా ఏర్పాట్లు

- జిల్లాలో నిండుకుండలా చెరువులు
- అధికారుల సలహాలు సూచనలు పాటించాలి
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ ఆగష్టు 30(సిరిన్యూస్):** అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జనం జరిపేందుకు అవసరమైన ఏర్పాట్లను పగడ్బందీగా చేపట్టాలని జిలా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాస్ రావు తో కలిసి వినాయక నిమజ్జనం జరిగే మెదక్ మండల కేంద్రంలోని కొంటూరు చెరువును సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిమజ్జనం పాయింట్ల వద్ద రక్షణ కంచెలు, లైటింగ్,క్రేన్లు,ఏర్పాటు చేయాలని సూచించారు.చెరువులు నిండు కుండల ఉన్నాయని, అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని, నిమజ్జనం ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పబ్లిక్ అడ్రస్ సిస్టం, విద్యుత్ అంతరాయం కలిగినట్లయితే ఇబ్బందులు తలెత్తకుండా జనరేటర్లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి ఘాట్ వద్ద పోలీస్, మున్సిపల్ సిబ్బంది,గజఈ తగాల్లతో పాటు వాటంటీర్లను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు.భక్తులు సంయమనం పాటించి పోలీసులకు,అధికారులకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ లక్ష్మణ్ బాబు,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,మెదక్ డిఎస్పి ప్రసన్న కుమార్,సిఐ రాజశేఖర్ రెడ్డి,సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి

- రాష్ట్ర విశ్రాంత ఉద్యోగులు ఉపాధ్యాయుల సంఘం ప్రధాన కార్యదర్శి చిలివేరు చంద్ర శేఖర్ ముదిరాజ్



**పటాన్ చెరు, ఆగస్టు 30, (సిరి న్యూస్) :** రాష్టం లోని విశ్రాంత ఉద్యోగులు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నామని రాష్ట్ర విశ్రాంత ఉద్యోగులు ఉపాధ్యాయుల సంఘం ప్రధాన కార్యదర్శి చిలివేరు చంద్ర శేఖర్ ముదిరాజ్ అన్నారు. శనివారం నాడు రామ చంద్ర పురం లో జరిగిన మండల స్థాయి విశ్రాంత ఉద్యోగులు ఉపాధ్యాయుల సంఘం సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉద్యోగుల తో పెట్టుకున్న ఏ ప్రభుత్వం మనుగడ సాగించ లేదని అన్నారు. చరిత్ర ను చూస్తే ఈ విషయం అర్థం అవుతుందన్నారు. పదవీ విరమణ చేసిన వారందరికీ రావలసిన ఆర్థిక ప్రయోజనాలు వెంటనే అందించే విధంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. వచ్చే నెలలో ఈ విషయం లో ఒక కార్యాచరణ కూడా రూపొందిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ లోని 33 జిల్లాలలో తమ సంఘాలు పటిష్టం గా పనిచేస్తున్నాయని అన్నారు. సంగారెడ్డి జిల్లాలో జోగిపేట, సంగారెడ్డి, రామ చంద్ర పురం, నారాయణఖేడ్, శాఖలు సమర్థ వంతంగా సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే కంగ్టి లో సైతం నూతన శాఖ ఏర్పాటు చేయబోతున్నట్లు చంద్ర శేఖర్ ముదిరాజ్ చెప్పారు. ఈ సమావేశం లో 2025, 26 సంవత్సరం కోసం నూతన కమిటీ ని ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ప్రస్తుత కమిటి బాధ్యులు శంకరం గౌడ్, రాములు, ప్రకాష్ గౌడ్, బస్వరాజ్, నాగభూషణం, విశ్వనాథ్ రావు, రామచంద్రయ్య, ప్రతాపరెడ్డి, చక్రపాణి, మోహన్ రెడ్డి, శంకర్, శ్రీమతి మంగతాయారు, ప్రవీణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిషనర్ ను కలిసిన మాజీ ప్రజా ప్రతినిధులు



**పటాన్ చెరు, ఆగస్టు 30 (సిరి న్యూస్) :** నూతనంగా ఏర్పడిన ఇంద్రేశం మున్సిపాలిటి కమీషనర్ గా పదవి బాధ్యత లు స్వీకరించిన మధు సూదన్ రెడ్డి కి శనివారం నాడు వివిధ పార్టీల నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఆయనను కలిసిన వారిలో రామేశ్వరం బండ తాజా మాజీ సర్పంచ్ ధరణీ అంతి రెడ్డి, బండి హరి శంకర్ ముదిరాజ్, ఆంజనేయులు, తదితరులు ఉన్నారు.

# ఉపాధ్యాయుల బలోపేతానికి సీఎం కృషి అభినందనీయం

- ఎస్‌జీటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం



**వెల్దుర్తి ఆగస్టు 30,( సిరి న్యూస్) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా మార్పులు తీసుకొస్తున్న విషయం చాలా హర్షించదగిన అంశం అని ఎస్ జి టీ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం అన్నారు. ఎస్జీటీయూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి ఉపాధ్యాయుల పట్ల అధికారం చేపట్టినప్పటి నుండి 11,000 మంది ఉపాధ్యాయులను డీఎస్సీ ప్రక్రియ ద్వారా నియమించడం జరిగిందని, అదేవిధంగా 12 సంవత్సరాలుగా బదిలీలు లేక ఇబ్బందులు పడుతున్న ఉపాధ్యాయులందరికీ బదిలీలు కల్పించి వారి ఇబ్బందుల నుండి దూరం చేసిన విషయం ఎల్లప్పుడూ గుర్తుండేలా చేసిన విషయాన్ని మరువలేనిదన్నారు. కేవలం బదిలీలే కాకుండా అర్హత కలిగినటువంటి ఉపాధ్యాయులందరికీ ఎన్నడూ లేని విధంగా ఒకే సంవత్సరంలో రెండుసార్లు పదోన్నతులు కల్పిస్తూ ఉపాధ్యాయుల గౌరవాన్ని పెంపొందించిన సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. పదోన్నతులు జరుగుతున్న క్రమంలో ఎస్జిటి ఉపాధ్యాయులుగా ప్రాథమిక విద్య వ్యవస్థకు సేవలందించి, ఇటీవల ప్రభుత్వం చేపట్టిన పదోన్నతుల ప్రక్రియలో ఈనెల 26 వరకు పనిచేసి అర్హత కలిగిన వివిధ కేటగిరిల్లో పదోన్నతి పొంది ప్రాథమిక పాఠశాలను వదిలి వెళ్ళటం జరిగిందని, మరి ఈ విద్యా సంవత్సరం విద్యార్థులకు నష్టం కాకుండా వీరి స్థానంలో విద్యా వాలంటీర్లను నియమించేలా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

# మంజీర పరివాహ ప్రాంతాల ప్రజల అప్రమత్తంగా ఉండాలి

- మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాగులగారి మల్లేష్ గౌడ్



**కొల్చారం ఆగస్టు 30 (సిరి న్యూస్):** మహారాష్ట్రలోని లాతూర్ కర్ణాటకలోని సాయిగంలో కురుస్తున్న భారీ వర్షాలతో వరదలు సింగూరు ప్రాజెక్టుకు సుమారు లక్ష క్యూసెక్కులు వస్తున్నందున సింగూరు ప్రాజెక్టు నుంచి ఆరు గేట్లు ఎత్తి దిగువకు నీరు విడుదల చేస్తున్నట్లు మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు గడ్డం వెంకట స్వామి ఆదేశాల మేరకు కొల్చారం మండలం లోని నది పరివాహక ప్రాంతాలైన ఎనగండ్ల మాందాపూర్ కోనాపూర్ పైతర తుక్కాపూర్ సంగాయిపేట. చిన్న గణపుర్ ఏడుపాయల పరివాహక ప్రాంతం మరియు రాంపూర్ కిష్టాపూర్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మీడియా ద్వారా కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు..